నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును. యిర్మి. 33:3

# NBC TEAM INDIA

## NATIONAL BIBLE CONFERENCE TEAM INDIA

"A Movement for Bible - Based Teachings Across India"

# బైబిలు నూతన సంవత్సరం

## שָׁנָה טוֹבָה וּמְתוּקָה

## మధురమైన నూతన శుభ సంవత్సరం

"A Movement for Bible - Based Teachings Across India"
NBC TEMA INDIA

אָבִיב అబీబ్ - అద్భుతాల కాలం

Dr.John Raj

נִיסָן నీసాన్ అంటే "అద్భుతాలు"

# బైబిలు నెలలు

| | | |
|---|---|---|
| 01. అబీబ్ / నీసాన్ | ఎస్తేరు 3:7 | נִיסָן |
| 02. జీఫ్ / ఇయ్యార్ | 1రాజు 6:1 | אִיָּר |
| 03. సీవాను | ఎస్తేరు 8:9 | סִיוָן |
| 04. తమ్మూజ్ | యెహెజ్కేలు 8:14 | תַּמּוּז |
| 05. ఆవ్ | యిర్మీయా 52:12 | אָב |
| 06. ఏలూల్ | నెహెమ్యా 6:15 | אֱלוּל |
| 07. ఏతానీమ్ | 1రాజు 8:2 | אֵתָנִים |
| 08. బూల్ | 1రాజు 6:38 | בּוּל |
| 09. కిస్లేవ్ | జెకర్యా 7:1 | כִּסְלֵו |
| 10. టేబెత్ | ఎస్తేరు 2:16 | טֵבֵת |
| 11. షెవాత్ | జెకర్యా 1:7 | שְׁבָט |
| 12. అదార్ | ఎస్తేరు 3:7 | אֲדָר |

NBC
A Movement for Bible Based Teachings Across India
NBC TEMA INDIA
Dr.John Raj

“అబీబ్ నెల –కొత్త ప్రారంభం, విమోచన మరియు విజయ కాలం”

అబీబ్ నెల – మొదటి నెల మరియు నిజమైన నూతన సంవత్సరము.

బైబిల్ సంవత్సరము చలి కాలంలో కాదు – వసంతకాలంలో ప్రారంభమవుతుంది.

యావె కాలమానం వ్యవసాయ మరియు ప్రవచన సంబంధమైనది

చాలామంది అడుగుతారు: “మీరు ఎందుకు మార్చి నెలలో నూతన సంవత్సరాన్ని పాటిస్తారు? జనవరి 1న ఎందుకు ఆచరించరు?”

దానికి మా సమాధానం : జనవరి 1 మనుషులు నిర్ణయించిన నూతన సంవత్సరం. కానీ మార్చి/ఏప్రిల్ మధ్య వచ్చే నూతన సంవత్సరం యావె నియమించినది.

అబీబ్ అనేది బైబిలు ప్రకారం సంవత్సరంలో మొదటి నెల. ఇది సాధారణంగా మార్చి/ఏప్రిల్ మధ్య వస్తుంది. ఈ నెలను నీసాన్ అని కూడా పిలుస్తారు (ఎస్తేరు 3:7). ఈ నెలలో వసంత కాలం ప్రారంభమవుతుంది.

నిర్గమకాండము 12:1–2 ప్రకారం :

మోషే అహరోనులు ఐగుప్తుదేశములో ఉండగా యెహోవా వారితో ఈలాగు సెలవిచ్చెను నెలలలో ఈ నెల మీకు మొదటిది, యిది మీ సంవత్సరమునకు మొదటి నెల.

ఎలోహీమ్ మోషే మరియు అహరోనుతో ఇలా చెప్పాడు :

“ఈ నెల మీకు మొదటి నెలగా ఉండాలి, ఇది మీ సంవత్సరానికి మొదటి నెలగా ఉండాలి.”

NBC
"A Movement for Bible - Based Teachings Across India"
NBC TEMA INDIA
Dr.John Raj

# అబీబు నెలలో జరిగిన సంఘటనలు :

## అబీబు నెలలో మొదటి దినమున జరిగిన సంఘటనలు :

### అబీబు నెలలో మొదటి దినమున మందిరము నిలువబెట్టుట:

మొదటి నెలలో మొదటి దినమున నీవు ప్రత్యక్షపు గుడారపు మందిరమును నిలువబెట్టవలెను....(నిర్గమ 40:2) రెండవ సంవత్సరమున మొదటి నెలలో మొదటి దినమున మందిరము నిలువబెట్టబడెను...(నిర్గమ 40:17)

### అబీబు నెలలో మొదటి దినమున మందిరమును ప్రతిషించుట :

మొదటి నెల మొదటి దినమున వారు ప్రతిష్టచేయ నారభించి, ఆ నెల యెనిమిదవ దినమున యావె మంటపముపకు వచ్చిరి. ఈ ప్రకారము వారు ఎనిమిది దినములు యావె మందిరమును ప్రతిష్టించుచు మొదటి నెల **పదునారవ దినమున** సమాప్తి చేసిరి....( 2దినవృ 29:17)

### అబీబు నెలలో మొదటి దినమున యెరూషలేముకు ప్రయాణం :

మొదటి నెల మొదటి దినమందు అతడు బబులోను దేశమునుండి బయిలుదేరి, తన ఎలోహీం కరుణాహస్తము తనకు తోడుగానున్నందున అయిదవ నెల మొదటి దినమున యెరూషలేమునకు చేరెను...(ఎజ్రా 7:9)

### అబీబు నెలలో మొదటి దినమున వచ్చిన యావె వాక్కు :

పదకొండవ సంవత్సరము నెల మొదటి దినమున యావె వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను.....(యెహేజ్కే 26:1)

ఇరువదియేడవ సంవత్సరము మొదటి నెల మొదటి దినమున యావె వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను....(యెహేజ్కే 29:17)

### అబీబు నెలలో మొదటి దినమున అర్పించు అర్పణ :

అదోనాయ్ యావె సెలవిచ్చునదేమనగా మొదటి నెల మొదటి దినమున నిర్దోషమైన కోడెను తీసికొని పరిశుద్ధస్థలము నిమిత్తము పాపపరాహారార్థబలి నర్పింపవలెను...(యెహేజ్కే 45:18)

**అబీబు నెలలో మొదటి దినమున అన్యస్త్రీల విషయంలో ప్రత్యేకించబడుట :**

మొదటి నెల మొదటి దినమున అన్యస్త్రీలను పెండ్లి చేసికొనిన వారందరి సంగతి వారు సమాప్తము చేసిరి....(ఎజ్రా 10:17)

**అబీబు నెలలో యేడవదినమున వచ్చిన యావె వాక్కు :**

పదకొండవ సంవత్సరము మొదటి నెల యేడవ దినమున యావె వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను....(యెహేజ్కే 30:20)

**మొదటి నెల పదియవ దినమున యొర్దాను నదిని దాటుట :**

మొదటి నెల పదియవ తేదిన జనులు యొర్దానులోనుండి యెక్కి వచ్చి యెరికో తూర్పు ప్రాంతమందలి గిల్గాలులో దిగగా.....(యెహోషువ 4:19) యొర్దాను గట్టులమీదగా పొర్లి పారుచుండు మొదటి నెలయందు దానిని దాటిపోయి....(1 దినవృ 12:15)

**మొదటి నెల పదియవ దినము పస్కా గొఱ్ఱెపిల్లను సిద్ధపరచుకొనిన దినము :**

మీరు ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో ఈ నెల (అబీబు నెల) దశమినాడు (పదియవ తేదిన) వారు తమ తమ కుటుంబముల లెక్క చొప్పున ఒక్కొక్కడు గొఱ్ఱెపిల్లనైనను, మేకపిల్లనైనను, అనగా ప్రతి యింటికిని ఒక గొఱ్ఱెపిల్లనైనను ఒక మేకపిల్లనైనను తీసికొనవలెను....(నిర్గమ 12:3)

**మొదటి నెల పదియవ దినము యావె హస్తము యేహేజ్కేలు మీదికి వచ్చుట :**

మనము చెరలోనికి వచ్చిన యిరువదియైదవ సంవత్సరము మొదటి నెల పదియవ దినమున, అనగా పట్టణము కొల్లపోయిన పదునాలుగవ సంవత్సరమున ఆ దినముననే యావె హస్తము నా మీదకి రాగా ఆయన నన్ను పట్టణమునకు తోడుకొని పోయెను....(యెహేజ్కే 40:1)

**అబీబు నెలలో పంౘ్రెండవ దినమున యెరూషలేముకు ప్రయాణం :**

మేము మొదటి నెల పంౘ్రెండవ దినమందు యెరూషలేమునకు వచ్చుటకై అహవా నదినుండి బయలుదేరగా.....(ఎజ్రా 8:1)

**అబీబు నెలలో పదునాలుగవ దినము యావె పస్కా పండుగ దినము :**

మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు యావెకు పస్కాపండుగ జరుగును.....(లేవీ 23:5; సంఖ్యా 28:16; యెహేజ్కే 45:21)

NBC
"A Movement for Bible - Based Teachings Across India"
NBC TEMA INDIA
Dr.John Raj

ఐగుప్తుదేశములోనుండి వారు వచ్చిన తరువాత రెండవ సంవత్సరము మొదటి నెలలో యావె సీనాయి అరణ్యమందు మోషేకు ఈలాగు సెలవిచ్చెను.....(సంఖ్యా 9:1) కాబట్టి మోషే పస్కా పండుగను ఆచరింపవలెనని ఇశ్రాయేలీయులతో చెప్పగా వారు సీనాయి అరణ్యమందు మొదటి నెల పదునాలుగవ దినమందు సాయంకాలమందు పస్కాపండుగ సామగ్రిని సిద్ధపరచుకొనిరి ...(సంఖ్యా 9:4)

**అబీబు నెలలో పదునయిదవ దినము పులియని రొట్టెల పండుగ మొదటి దినము :**

మొదటి నెల పదునాలుగవ దినము సాయంకాలము(15)మొదలుకొని ఆ నెల యిరువది యొకటవదినము వరకు మీరు పులియని రొట్టెలను తినవలెను.....(నిర్గమ 12:18)

**అబీబు నెలలో పదునయిదవ దినము ఇశ్రాయేలీయులు ప్రయాణము :**

మొదటి నెల పదునయిదవ దినమున వారు రామెసేసులో నుండి ప్రయాణమై పస్కాపండుగకు మరునాడు వారి మధ్యను యావె హతము చేసిన తొలిచూలులనందరిని ఐగుప్తీయులు పాతిపెట్టుచుండగా ఇశ్రాయేలీయులు ఐగుప్తీయులందరి కన్నులయెదుట జయోత్సాహముతో బయలు దేరి వచ్చిరి...(సంఖ్యా 33:3)

**అబీబు నెలలో యావె మందిరమును బాగుచేయుట :**

అతడు తన యేలుబడియందు మొదటి సంవత్సరము మొదటి నెలను యావె మందిరపు తలుపులను తెరచి వాటిని బాగుచేసి...( 2దినవృ 29:3)

**అబీబు నెలలో 24 వ దినమున దానియేలు దర్శనము చూచుట :**

మొదటి నెల యిరువది నాలుగవ తేది నేను హిద్దెకెలను గొప్పనది తీరమున ఉంటిని..(దాని 10:4)

**అబీబు నెలలో మిర్యాము మరణించెను :**

మొదటి నెలయందు ఇశ్రాయేలీయుల సర్వసమాజము సీను అరణ్యమునకు రాగా ప్రజలు కాదేషులో దిగిరి. అక్కడ మిర్యాము చనిపోయి పాతిపెట్టబడెను....(సంఖ్యా 20:1)

**అబీబు నెలలో యషువ మరణ పునరుత్థానం జరిగింది :**

ఆ దినము పస్కాను సిద్ధపరచు దినము; అప్పుడు ఉదయము ఆరు గంటలు కావచ్చెను. అతడు ఇదిగో మీ రాజు అని యూదులతో చెప్పగా అందుకు వారు ఇతనిని సంహరించుము, సంహరించుము, మ్రాను వేయుము అని కేకలు వేసిరి. పిలాతు మీ రాజును మ్రానువేయుదునా? అని వారిని అడుగగా ప్రధానయాజకులు కైసరు తప్ప మాకు వేరొక రాజు లేడనిరి.అప్పుడు

్రమాను వేయబడుటకై అతడాయనను వారికి అప్పగించెను.వారు యషువను తీసికొనిపోయిరి. ఆయన తన ్రమాను  మోసికొని కపాలస్థలమను చోటికి వెళ్లెను. హె్రబీ బాషలో దానికి గొల్గొతా అని పేరు.అక్కడ ఈ వైపున ఒకనిని ఆ వైపున ఒకనిని మధ్యను యషువను ఉంచి ఆయనతోకూడ ఇద్దరిని ్రమానువేసిరి....యోహాను 19:14-18

నాకియబడిన ఉపదేశమును మొదట మీకు అపగిచితిని. అదేమనగా, లేఖనముల పకారము మెస్సీయ మన పాపములనిమితము మతిపొదెను, సమాధిచేయబడెను,లేఖనముల పకారము మూడవదినమున లేపబడెను. 1 కొరిథీయులకు 15:3,4

యావె విమోచిస్తాడు

యావె కొత్త ప్రారంభం ఇస్తాడు

యావె విజయానికి నడిపిస్తాడు

సముద్రం చీలింది

శత్రువులు ఓడిపోయారు

బానిసలు రాజులయ్యారు

“అబీబ్ నెల వచ్చినప్పుడు

బానిసలు స్వేచ్ఛ పొందారు

మరణం ఓడిపోయింది.

కొత్త జీవితం ప్రారంభమైంది!”

NBC
“A Movement for Bible - Based Teachings Across India”
NBC TEMA INDIA
Dr.John Raj

ప్రార్థన :

యావె, ఈ అబీబ్ కాలంలో మా జీవితాలను నూతనంగా చేయుము,యషువా నామములో విమోచన, శాంతి, ఆశీర్వాదం మాకు అను్రగహించుము.ఆమెన్

యషువా నామములో మీ అందరికీ ఆశీర్వాదాలు కలుగును గాక!

ఈ నూతన సంవత్సరం మీ జీవితంలో శాంతి, ఆనందం, కృప, విజయాన్ని నింపుగాక!